

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 307 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 21-05-2025 | పేజీలు : 6


## రోహింగ్యాలతో అంతర్గత భద్రతకు ప్రమాదం



**అమరావతి, మే 20 (జనస్వరం) :** రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం, అంతర్గత భద్రతకు ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వారు స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవడంలో వ్యవస్థలోని కొంతమంది పాత్ర ఉందని చెప్పారు. సరిహద్దుల్లో సైనికుల అప్రమత్తత కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యాల్లో ఉన్నాయని అన్నారు. మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని పవన్ కల్యాణ్ చెప్పారు. కుంకీ ఏనుగుల ద్వారా మదపుటేనుగుల గుంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. సరిహద్దుల్లో సైనికులు ఎంత భద్రంగా దేశాన్ని రక్షిస్తున్నారో, దేశం లోపల అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండటం కీలకమని సూచించారు. ఈ విషయంపైనే ఏపీ పోలీసులను, పరిపాలన సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తూ లేఖ రాశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యమని గతంలో జరిగిన కిరాతక దాడుల్లో తేలిందని చెప్పారు. కోయంబత్తూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడులను తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని అన్నారు. సరిహద్దుల్లో భద్రతా సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉంటారో, రాష్ట్ర పోలీసులు కూడా అంతర్గత భద్రతపై అంతే సీరియస్‌గా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# 1 నుంచి షాపుల ద్వారానే రేషన్ పంపిణీ

**అమరావతి, మే 20 (జనస్వరం) :** ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకతతో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఆ క్రమంలో రేషన్ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అమరావతిలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే రేషన్ పంపిణీ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 65 సంవత్సరాలు.. అంతకంటే కంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ చేస్తామని ఆయన ప్రకటించారు. అయితే వ్యాన్ ఆపరేటర్లకు ఉచితంగా వ్యానుని వారికే అందిస్తున్నామన్నారు. దీని ద్వారా రేషన్ అక్రమ రవాణాకు కాస్త అయిన అడ్డుకట్ట పడుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే జగన్ ప్రభుత్వ హయాంలో 9,269 ఎమ్‌డీయూ వాహనాల కొనుగోలు కోసం రూ. 1,800 కోట్లు ఖర్చు చేశారని.. అలాగే పైలట్ ప్రాజెక్ట్‌కు మరో రూ. 200 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. అయినా ఎక్కడ కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు మాత్రం రాలేదని ఆయన పెదవి విరిచారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా 30 శాతం మంది వినియోగదారులు ఇంటి వద్దకే వాహనాల ద్వారా రేషన్ పంపిణిపై అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌కు వాహన వ్యవస్థ వచ్చిన తర్వాతే అధికమైందని విమర్శించారు. ఈ వ్యవహారంలో 288 కేసులు నమోదు చేశామని.. అలాగే వ్యాన్ ఆపరేటర్లపై వందల కేసులు ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అంతేకాదు.. సిండికేట్‌గా.. ఒక వ్యవస్థగా ఏర్పడి.. గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి రైస్ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని ఆయన వివరించారు. నెలకు రూ. 27 వేలు కార్పొరేషన్ నుంచి వ్యాన్ ఆపరేటర్లకు నగదు చెల్లిస్తున్నామని చెప్పారు. ఇక ప్రతి నెల



1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం నుంచి రాత్రి వరకు రేషన్ షాప్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ 15 రోజులు మాత్రమే పని చేసే వాహనాలకు గత ప్రభుత్వం నీళ్ల ప్రాయంగా ఖర్చు చేసిందని మండిపడ్డారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. అనంతపురంలో ఎనర్జీ రంగం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. డైకిన్ ఎయిర్ కండిషన్ సంస్థ.. తన యూనిట్‌ను రూ. 2475 కోట్ల పెట్టుబడితో ఇక్కడ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా 5400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇక భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి 500 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఐటీ సెక్టార్, ఇండ్రస్టియల్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోందన్నారు. అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అమరావతిలో న్యాయ విశ్వ



విద్యాలయానికి స్థలం కేటాయింపు జరిగిందని చెప్పారు. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరులో స్థాపించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇక శ్రీపొట్టి శ్రీరాములు యూనివర్సిటీని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రేషన్ కార్డులలో పేరు చేర్చడం కోసం దాదాపు మూడున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తుల్లో మార్పు చేర్పులలో ప్రస్తుతం కొన్ని సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేల మెట్రిక్ టన్నుల అక్రమ బియ్యాన్ని కూటమి ప్రభుత్వం సీజ్ చేసిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# పాక్ దాడులను ముందే ఊహించి స్వర్ణ దేవాలయంలో తుపాకులు

**- మోహరించామని ఏఎన్ఐ ఇంటర్వ్యూలో తెలిపిన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ సుమేర్ ఇవాన్**

**- ఆ ఆలయ ప్రధాన పూజారి అందుకు అనుమతిచ్చారని వెల్లడి**

**- ఇవాన్ వ్యాఖ్యలను ఖండించిన ఆర్మీ**

**న్యూఢిల్లీ, మే 20 (జనస్వరం) :** ఆపరేషన్ సిందూర్ దరిమిలా భారత్‌లోని పలు ప్రాంతాలపై దాడులకు పాక్ ప్రయత్నించిన వేళ.. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆయుధాల మోహరింపునకు ఆలయ యాజమాన్యం అంగీకరించిందని ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ, లెఫ్టినెంట్ జనరల్ సుమేర్ ఇవాన్ ఏఎన్ఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు! అంతేకాదు.. శత్రుదేశ డ్రోన్లు, క్షిపణులను గుర్తించేందుకు వీలుగా తొలిసారి స్వర్ణ దేవాలయంలో విద్యుద్దీపాలన్నీ ఆర్పివేసినట్టు ఆయన వెల్లడించారు. దీనివల్ల శత్రు డ్రోన్లను గుర్తించి, వాటిని నిర్వీర్యం చేయడం భారత సైన్యానికి సులువైందని వివరించారు. "పాక్ మన ప్రజలను, మన దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతుందని మేం ముందే ఊహించాం. ఆ సమయంలో స్వర్ణ దేవాలయ ప్రధాన గ్రంధి (ప్రధాన పూజారి) మా తుపాకులను ఆలయంలో మోహరించడానికి అనుమతించారు. ఆలయానికి పొంచి ఉన్న ముప్పు గురించి మేం చెప్పినప్పుడు ఆ విషయాన్ని ఆలయ యాజమాన్యం అర్థం చేసుకుంది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన, నిత్యం వందలు, వేలాది మంది సందర్శించే జాతీయ కట్టడాన్ని పరిరక్షించడం కోసం తుపాకులను మోహరించడానికి ఆమోదం తెలిపింది. దీంతో అక్కడ తుపాకులను మోహరించాం. అలాగే.. స్వర్ణదేవాలయంలో ఎన్నో ఏళ్లుగా వెలుగుతున్న దీపాలను బహుశా తొలిసారి ఆర్పివేశారు. దాంతో మేం ఆ దిశగా వచ్చే




శత్రు డ్రోన్లను స్పష్టంగా చూడగలిగాం." అని ఆయన ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరంగా వెల్లడించారు. పాకిస్థాన్‌లోని ఏ ప్రాంతంపై అయినా దాడి చేయగల సత్తా తమకు ఉందని, భారత్ పూర్తిస్థాయిలో దాడి చేస్తే కలుగులో దాక్కోవడం తప్ప పాక్‌కు మరో మార్గం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

అలాంటిదేం లేదు..

స్వర్ణ దేవాలయంలో తుపాకులను మోహరించినట్టు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ డీజీ సుమేర్ ఇవాన్ చెబుతున్న వీడియో క్లిప్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నప్పటికీ.. ఆర్మీ దాన్ని కొట్టిపారేసింది. స్వర్ణదేవాలయంలో ఎలాంటి తుపాకులనూ (ఎయిర్‌డిఫెన్స్(ఏడీ) గన్స్) మోహరించలేదని ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "స్వర్ణదేవాలయంలో ఎయిర్‌డిఫెన్స్ గన్స్ మోహరింపునకు సంబంధించి కొన్ని కథనాలు మీడియాలో వస్తున్నాయి. కానీ.. శ్రీ దర్బార్ సాహిబ్ అమృత్‌సర్ (స్వర్ణదేవాలయం)లో ఏడీ తుపాకులనుగానీ, మరే ఇతర ఆయుధాలనుగానీ మోహరించలేదని స్పష్టం చేస్తున్నాం" అని ఆ ప్రకటనలో తేల్చిచెప్పింది. గోల్డెన్ టెంపుల్ ప్రధాన పూజారి.. సింగ్ సాహిబ్ జ్ఞానీ రఘబీర్ సింగ్ సైతం తుపాకుల మోహరింపు కథనాలను కొట్టిపారేశారు. "భారత సైన్యం సంప్రదింపుల గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. ఆ సమయంలో నేను సెలవులో ఉన్నా. వేరే దేశానికి వెళ్తున్నా. దీనిపై లోతైన విచారణ జరపాలి. దీని వెనుక భారత సైన్యం అసలు ఉద్దేశం ఏంటో తెలియాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఆలయ అదనపు ప్రధాన పూజారి జ్ఞానీ అమర్జీత్ సింగ్ కూడా.. ఆలయంలో ఆయుధాల మోహరింపునకు అనుమతిచ్చామనడం అసత్యమన్నారు. అధికారుల ఆదేశాల మేరకు బ్లాకవుట్ సమయంలో ఆలయం బయట, పైభాగంలో ఉన్న దీపాలను ఆర్పేశామని.. లోపలిభాగంలో తప్పనిసరిగా దీపాలు వెలుగుతూ ఉండాల్సిన చోట అలాగే ఉంచామని వెల్లడించారు. స్వర్ణదేవాలయ పవిత్రతను పూర్తిస్థాయిలో కాపాడామని పేర్కొన్నారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 20 మే 2025,

తిథి : బహుళ సప్తమి (ఉ.05:55వ.కు), బహుళ అష్టమి (21తా తె.05:01వ.కు) నక్షత్రం : ధనిష్ఠ (రా.07:34వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:04ల తె.04:52

రాహుకాలం : మ.03:17ల సా.0453,

యమగండం : ఉ.08:52ల ఉ.10:28,

వర్జ్యకాలం : 21తా తె.02:40ల తె.04:27

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 20 మే 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:33

సూర్యోదయం : ఉదయం గం. 05:50

జొహర్ : మధ్యాహ్నం గం. 12:17

అసర్ : సాయంత్రం గం. 03:36

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:42

ఇష : రాత్రి గం. 08:00





జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# అరెస్ట్ భయాలు.. తెరపైకి వైసీపీలో నెంబర్ 2

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి ఉత్కంఠభరితంగా మారాయి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి అరెస్ట్ అవుతారనే వార్తలు సోషల్ మీడియాలో కోడై కూస్తున్నాయి. టీడీపీ అనుకూల మీడియా ఈ అంశంపై డేట్, టైం ఫిక్స్ చేసి ఊహాగానాలను రేకెత్తిస్తోంది. లిక్కర్ స్కామ్‌తో జగన్ అరెస్ట్ అనివార్యమని కొన్ని మీడియా సంస్థలు జోస్యం చెబుతున్నాయి. సోషల్ మీడియాలో వైఎస్ జగన్ అరెస్ట్ గురించిన చర్చలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కొందరు టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు 2023 సెప్టెంబర్‌లో అరెస్టైన సంఘటనతో జగన్ అరెస్ట్‌ను పోల్చుతూ, బెంగళూరులో జగన్‌ను అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో గంటల పాటు తిప్పి తీసుకొస్తారని ప్రచారం చేస్తున్నారు. ఈ వార్తలు రాజకీయ కక్షసాధింపు చర్యలా, లేక నిజమైన చట్టపరమైన విచారణలా అనే సందేహాలను రేకెత్తిస్తున్నాయి. లిక్కర్ స్కామ్‌తో జగన్‌ను ముడిపెట్టే ప్రయత్నాలు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత తీవ్రమయ్యాయి. అయితే, ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం అనేది చట్టపరంగా, రాజకీయంగా సునిశితమైన విషయం. ఇది రాష్ట్రంలో పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనాలను సృష్టించే అవకాశం ఉంది. అందుకే ఈ విషయాన్ని అధికార పక్షం జాగ్రత్తగా నిర్వహిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అరెస్ట్ కొత్త కాదు.. :**

వైఎస్ జగన్‌కు అరెస్ట్ అనుభవం కొత్త కాదు. 2012లో అక్రమ ఆస్తుల కేసులో ఆయన 16 నెలల పాటు జైలు శిక్షను అనుభవించారు. ఈ అనుభవం ఆయనను రాజకీయంగా మరింత బలోపేతం చేసిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత అరెస్ట్ సమయంలో కూడా వైసీపీ క్యాడర్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టి, జగన్‌కు సానుభూతి సేకరించింది. ఈ నేపథ్యంలో, జగన్ ఇప్పుడు కూడా ఏ రాజకీయ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన సన్నిహితులు అంటున్నారు.

**పార్టీ సంస్థాగత బలోపేతం :**

అరెస్ట్ ఊహాగానాల నడుమ, జగన్ తన దృష్టిని పార్టీ సంస్థాగత నిర్మాణంపై కేంద్రీకరిస్తున్నారు. తాడేపల్లిలో ఇటీవల జరిగిన సమావేశాల్లో ఆయన పార్టీ నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "మీరే పార్టీ యజమానులు, స్వయంగా నిర్ణయాలు తీసుకోండి" అని జిల్లా అధ్యక్షులకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఈ వ్యూహంలో భాగంగా..



**జిల్లా స్థాయిలో అధికారం వికేంద్రీకరణ :** 26 జిల్లాల్లోని వైసీపీ నాయకులకు స్థానిక స్థాయిలో కార్యక్రమాలు, నిరసనలు, ఆందోళనలు స్వతంత్రంగా నిర్వహించే అధికారం కల్పించారు.

**క్యాడర్ సన్నద్ధత :**

జగన్ అరెస్ట్ జరిగితే, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ క్యాడర్ సమన్వయంతో ఆందోళనలు చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

**సంస్థాగత నిర్మాణం :**

36 మంది పీసీసీ సభ్యులు, 10 మంది రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో పాటు అసెంబ్లీ, మండల, గ్రామ స్థాయిలో కమిటీల నియామకం జరుగుతోంది. ఈ బలమైన నిర్మాణం ద్వారా ఏ రాజకీయ సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు వైసీపీ సిద్ధమవుతోంది. ఈ చర్యలు జగన్‌కు అరెస్ట్ ఊహాగానాలు రాజకీయంగా ప్రతికూలంగా మారకుండా, పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేసే దిశగా ఉన్నాయి.

## ఎడిటోరియల్

**రాజకీయ కక్షసాధింపు ఆరోపణలు.. :**

వైసీపీ నాయకులు ఈ అరెస్ట్ ఊహాగానాలను టీడీపీ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలుగా అభివర్ణిస్తున్నారు. గతంలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై పెట్టిన కేసులు, అరెస్ట్‌లను ఉదాహరణగా చూపుతూ, అధికార పక్షం ప్రతీకార రాజకీయాలకు దిగిందని ఆరోపిస్తున్నారు. జగన్ కూడా పోలీసు అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తూ, "తప్పు చేసిన వారిని సప్తసముద్రాల అవతల ఉన్నా వదలను" అని గట్టిగా స్పందించారు. వైఎస్ జగన్ అరెస్ట్ ఊహాగానాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఇవి నిజమైన చట్టపరమైన చర్యలా, లేక రాజకీయ కుట్రలా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అయితే, జగన్ తన గత అనుభవాల నుంచి నేర్చుకుని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, ఏ సవాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు. వైసీపీ క్యాడర్‌కు స్వేచ్ఛనిచ్చి, జిల్లా స్థాయి నాయకులను సన్నద్ధం చేస్తూ, రాజకీయంగా బలమైన పునాది వేస్తున్నారు. ఈ రాజకీయ నాటకం ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**



## 42వ డివిజన్‌లో తిరుపతి అనూష పర్యటన

**- వర్షాకాలానికి ముందస్తు చర్యలు**


**- ప్రజల సూచనలు స్వీకరణ**



**విజయవాడ, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నగరంలోని 42వ డివిజన్‌లో జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష పర్యటించారు. వర్షాకాలంలో తలెత్తే ఇబ్బందుల్ని ముందుగా గుర్తించి, వాటిని అరికట్టే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా 42, 43 డివిజన్లలోని ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన ఆమె, ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై అధికారులతో మాట్లాడి సమాచారం పొందారు. ఆరోగ్య సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

**జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**



**విజయవాడ, మే 20 (జనస్వరం) :** అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వత్సవాయి గ్రామానికి చెందిన మూరుమురి రవి కృష్ణకి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సిఫారసు మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో మంజూరైన రూ.1,09,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల ప్రాణాలు కాపాడుతున్నాం



**పులివెందుల మే 20 (జనస్వరం) :** ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో సీఎమ్ రిలీఫ్ ఫండ్‌తో నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని టీడీపీ జిల్లా కార్యదర్శి మైసూరా రెడ్డి అన్నారు. వేముల మండలం గొందిపల్లి పంచాయితీలోని రంగోరుపల్లె గ్రామంలో ఉండే కళ్ళమల్ల శ్రీనివాసులు రెడ్డికి రూ.లక్ష లబ్ధిదారుడి ఇంటి దగ్గరకే వెళ్లి చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందనన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, బొజ్జ గంగాధర్ రెడ్డి గంగ చంద్రారెడ్డి రమేష్ రెడ్డి మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదు

**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్**

**విజయవాడ, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఇటీవలి పరిణామాలు కేంద్ర ప్రభుత్వం పారదర్శకత, బాధ్యత, జాతీయ భద్రత, పరిపాలన నిర్వహణ పట్ల తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సైనిక చర్యకు ముందు పాకిస్తాన్‌కు సమాచారం ఇవ్వబడిందని, విదేశాంగ శాఖ మంత్రి ఈ విషయాన్ని స్వయంగా అంగీకరించారనీ తెలిపారు. విమర్శకులు దీనిని దేశ ప్రయోజనాలకు మరియు స్వయంప్రతిపత్తికి వ్యతిరేకంగా భావిస్తూ, ఇది భద్రతాపరమైన పెద్ద పాలీ తప్పిదమని అభిప్రాయపడుతున్నారని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్మూ కశ్మీర్ వంటి బీజేపీ కాదని పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ముఖ్యమైన భద్రతా సమావేశాలకు పిలవకపోవడం మరో వివాదంగా మారిందన్నారు. ఈ రాష్ట్రాలు అత్యంత సున్నితమైన అంతర్జాతీయ సరిహద్దులను కలిగి ఉన్నా,



కేవలం ఎన్డీఏ పాలిత రాష్ట్రాలకే బ్రీఫింగ్ ఇచ్చిన చర్యపై రాజకీయ పక్షపాతం ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీపై, జాతీయ కార్యక్రమాలలో వ్యక్తిగత ప్రచారాన్ని చేసే చర్యలపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, 'ఆపరేషన్ సిందూర్' రైలు టికెట్లపై మోదీ ఫొటో, అలాగే గతంలో కోవిడ్ టీకాల సర్టిఫికెట్లపై మోదీ చిత్రం ఉండటం తదితర సంఘటనలు దీనికి ఉదాహరణలన్నారు. కోవిడ్ సంక్షోభంలో ఘోరమైన పరిపాలన వైఫల్యం కారణంగా, ఇది మరింత అసహ్యతగా భావించబడుతోందన్నారు. మరోవైపు, మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం జగదీశ్ దేవ్డా భారత సాయుధ దళాలపై మరియు దేశ ప్రజలపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వ్యతిరేకతను రేకెత్తించాయనీ, ఈ వ్యాఖ్యలు బీజేపీ ప్రజాస్వామ్య విలువలకు నిబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయన్నారు. అదే సమయంలో, సుప్రీం కోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, విజయ్ షా మంత్రివర్గ పదవిలో కొనసాగుతుండడం ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తిని కలిగిస్తోందనీ, ఆయన రాజీనామా చేయకపోవడం, అధికారులలో బాధ్యతలపై ప్రశ్నలు రేకెత్తిస్తోందన్నారు. ఈ అన్ని అంశాలు కలిపి చూస్తే, జాతీయ పరిపాలన మరియు భద్రత రాజకీయ ప్రయోజనాలకు బలవుతున్నాయని పెరుగుతున్న భావనను సూచిస్తున్నాయని, ఇది తక్షణం ప్రజా, పార్లమెంటరీ పరిశీలనకు లోబడాల్సిన అత్యవసరమైన విషయమని తెలిపారు.

## జూన్ 10న ఆక్వా రైతుల చలో అమరావతి


**గాంధీ భగవాన్ రాజు**




**పాలకొల్లు, మే 20 (జనస్వరం) :** మండల పరిధిలోని చందపర్రు గ్రామంలో ఎస్.ఎస్.ఎస్ కళ్యాణ మండపంలో జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. గాంధీ రాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు రొయ్య సరైన ధర లేక, మేత ధరలు విపరీతంగా పెరిగి, తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో.. ఇప్పటికే 20 వేల ఎకరాల మేర, ఆక్వా సాగుకు రైతులు స్వచ్ఛందంగా పంట విరామం ప్రకటించారని తెలిపారు. ఇది సంఘ విజయంగా భావిస్తున్నామన్నారు. సంఘం పిలుపుతో పంట విరామానికి సహకరిస్తున్న ఆక్వా రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆక్వా రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిసేలా జూన్ 10న చలో అమరావతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. నర్సాపురం, ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ఆక్వా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దృష్టికి ఆక్వా రైతుల సమస్యలు చేరే విధంగా కార్యాచరణ ఉంటుందని గాంధీ రాజు స్పష్టం చేశారు. ఆక్వా రంగంపై ఆధారపడిన అనేక మంది కార్మికులు ఉపాధి కోల్పోయి నేడు దారుణమైన జీవితం గడుపుతున్నారన్నారు. వీరిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆక్వా రైతులకు వెంటనే గిట్టు బాటు ధర కల్పించి, మేత రేట్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్మత్స వెంకట సత్యనారాయణ రాజు, ఎస్‌వివి సత్యనారాయణ (బుజ్జి), సుధీర్ రెడ్డి, బోనం చినబాబు, బోనం రంగయ్య నాయుడు, దాట్ల సోంబాబు, అంగర వరప్రసాద్, రుద్రరాజు సత్యనారాయణ రాజు, గుంటూరు వెంకట సత్యనారాయణ రాజు, మేక ఫణీంద్ర ప్రసాద్ తదితర రైతులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు, మే 20 (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గంలో 20 మందికి మంజూరైన రూ.19లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు మంగళవారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న సీఎం చంద్రబాబుకి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ




**యలమంచిలి, మే 20 (జనస్వరం) :** రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులను, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపుమేరకు యలమంచిలి పారిశుద్ధ్య కార్మికుల గ్యారేజ్ వద్ద మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, సీహెచ్ వెంకటరమణ, జె వెంకటరమణ, వై దుర్గారావు, వై నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌కు సుందరపు అభినందనలు



**విశాఖపట్నం, మే 20 (జనస్వరం) :** విశాఖపట్నం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా జనసేన పార్టీ తరపున మంగళవారం దల్లి గోవిందరెడ్డి ఎన్నికైయ్యారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశానికి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు హాజరయ్యారు. కోరం పూర్తిగా ఉండటంతో ఎన్నికను జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం గెలుపు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దల్లి గోవిందరెడ్డిని అభినందించారు. జీవీఎంసీ అభివృద్ధికి కృషి చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

# అభివృద్ధి శ్వాసగా - ప్రజా సంక్షేమం ధ్యేయంగా

**- కోవూరులో జనజాతరలా మినీ మహానాడు**

**- రెపరెపలాడిన టీడీపీ జెండాలు**



**కోవూరు, మే 20 (జనస్వరం) :** నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమం ప్రజా జనసంద్రంగా మారింది. వేదికగా పీవీఆర్ కళ్యాణ మండపం నిలవగా, ఈ సభకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ ప్రారంభంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి పనులపై తీర్మానాలు ఆమోదించబడ్డాయి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవమే రాష్ట్రానికి రక్షణ కావాలని, ఆయన దూరదృష్టితోనే కేంద్ర మంత్రులు ఆశ్చర్యానికి గురవుతున్నారని చెప్పారు. దగదర్తి విమానాశ్రయానికి నిధులు మంజూరవుతున్నాయని వెల్లడించారు. జూన్ నుండి 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాలు అమలులోకి రానున్నాయని తెలిపారు. ప్రజలతో ఉన్న అనుబంధమే తన బలమని పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గాలన్నింటిలోను పర్యటిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని కొనియాడారు. ఉచిత ట్రైసైకిళ్లు పంపిణీ, నీటి ప్లాంట్లు వంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు కొత్త ఆశాభావం నూరిపోశాయని తెలిపారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, కోవూరు తెలుగుదేశం కంచుకోట అని, పదవుల పట్ల యత్మకంగా కాకుండా ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పనిచేయాలన్నారు. అవినీతి లేకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యమని, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించనని తేల్చి చెప్పారు. "పదవులు శాశ్వతం కావు, కానీ సేవ శాశ్వతంగా నిలుస్తుంది," అని స్పష్టం చేశారు. పార్టీ విశ్వాసాన్ని పొందిన ప్రతి నాయకుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కోవూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కృషి చేస్తున్నారని తెలిపారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఐటీ, ఇతర పరిశ్రమలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. చెముకుల చైతన్య మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కిందని గుర్తు చేశారు. కార్యకర్తల నిబద్ధతతో కోవూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకెళు ్తందని ధీమా వ్యక్తం చేశారు. బుచ్చి మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, వేమిరెడ్డి దంపతులు ప్రజల కోరికలు నెరవేర్చే నాయకులు అని కొనియాడారు. కోవూరు పట్టణ అభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తుచేశారు. కోడూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దైవానుగ్రహంతో రాజకీయాల్లో విజయం సాధించారని చెప్పారు. ఆయన ప్రజల మధ్య ఉండటమే నిస్వార్థ సేవకు నిదర్శనమన్నారు. ఈ మినీ మహానాడు కార్యక్రమంలో పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, వేటూరి శివరామకృష్ణారెడ్డి, జీవీఎన్ శేఖర్ రెడ్డి, ఎర్రం రెడ్డి గోపాల్ రెడ్డి, జెట్టి రాజాగోపాల్ రెడ్డి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి, మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రం



**యలమంచిలి/అచ్యుతాపురం, మే 20 (జనస్వరం) :** అచ్యుతాపురం మండలం శాఖ గ్రంథాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రంలో బాగంగా మంగళవారం విజ్ఞాన వేసవి శిబిరాలుకు హాజరైన విద్యార్థులకు రిసోర్స్ పర్సన్‌గా అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ సీఐ విచ్చేసారు. గ్రంథాలయ విజ్ఞాన వేసవి శిబిరాలుకు హాజరైన విద్యార్థులకు పిల్లలకు క్రికేట్ ఆడుటకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి వేసివి శెలవుల్లోనే కాకుండా క్రికెట్ ప్రాక్టీస్ ప్రతి సండే పూట చేయాలని, రానున్న భవిష్యత్తులో మంచి క్రికెట్ ప్లేయర్‌గా మంచి గుర్తింపు పొందుతారని పిల్లలకు వివరించారు. అంతేకాకుండా మన గ్రంథాలయాల్లో మంచి మంచి గ్రంథాలు, పురాణాలు కూడా ఉంటాయి అవి చదివితే మంచి జ్ఞానం పెంపొందించుకోవొచ్చు అన్నారు. అనంతరం స్థానిక లైబ్రేరియన్ది డి.కోటేశ్వరరావు పిల్లల్ని ప్రోత్సహిస్తూ జీకే బుక్స్, ఫిజిక్స్ పుస్తకాలు తోపాటు చిన్న పిల్లలకు కథలు బుక్కులు కూడా అందుబాటులో ఉంటున్నాయన్నారు. అనంతరం విజ్ఞాన వేసవి శిబిరాలుకు హాజరైన పిల్లలకు స్వీట్లు పంచారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సీఐటీయూ డిమాండ్




**యలమంచిలి, మే 20 (జనస్వరం) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. యలమంచిలి నెహ్రూ నగర్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తూ కార్మికులు కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ యలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా కార్మికుల ఎంతోకాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూస్తోంది. వీటిలో పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య పని పరిస్థితుల కోడ్ ఉన్నాయి. ఈ కోడ్‌లు పూర్తిగా కార్మికులకు వ్యతిరేకంగా ఉండగా, మేనేజ్‌మెంట్‌లకు అనుకూలంగా రూపొందించబడ్డాయి," అని ఆయన విమర్శించారు.

**కార్మికుల హక్కులకు నష్టం :**


ఉత్తరప్రదేశ్‌లోని ఫరీదాబాద్‌లో సీఐటీయూకి చెందిన గ్యాస్ బ్యాంగిల్స్ వర్కర్స్ యూనియన్ వారు చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ఇచ్చినందుకు, సంబంధిత నేతలపై బీఎన్ఎస్ సెక్షన్ 111 కింద కేసు పెట్టి, బెయిల్ లేకుండా 24 రోజులు సెంట్రల్ జైల్లో నిర్బంధించారని శివాజీ ఉదాహరణగా వివరించారు. "ఈ కోడ్‌లు అమలులోకి వస్తే, కార్మికులు మరింత దుర్దశను ఎదుర్కోవాల్సి వస్తుంది. వారి హక్కులు కాలరాసే ప్రమాదం ఉంది" అని ఆయన హెచ్చరించారు.

**రద్దు చేయాలి – సీఐటీయూ స్పష్టం :**

ఈ కోడ్‌లు పూర్తిగా కార్మిక శ్రేయస్సును విస్మరించి, కార్మిక ఉద్యమాలను అణచివేయడానికే రూపొందించబడ్డాయని ఆరోపించారు. కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ఈ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జానకి, వరలక్ష్మి, కొండయ్య, జ్యోతి, మణి తదితరులు పాల్గొన్నారు. సంఘటిత పోరాటం ద్వారానే కార్మిక హక్కులు కాపాడుకోగలమని ఈ సందర్భంగా వారు శపథం చేశారు.

## ఆకాశంలో మెరిపించిన అస్తమయ కాంతులు

**ప్రకృతి సోయగానికి మైమరచిన చూపరులు**



**చింతపల్లి మే 20 (జనస్వరం) :** సాయంత్రపు వేళ చింతపల్లి ఆకాశం రంగుల విందుగా ముస్తాబై ప్రకృతి తన విభిన్న రూపాన్ని ఆవిష్కరించింది. సూర్యుడు అస్తమించే వేళ నీలి మబ్బులు, ఎర్రటి కిరణాలు పరస్పరంగా కలుసుకుని కనుల్ని కట్టిపడేసే అద్భుత దృశ్యాన్ని సమర్పించాయి. ఈ ప్రకృతి సౌందర్యాన్ని చూసిన స్థానికులు, సందర్శకులు మైమరచిపోయారు. ప్రకృతి అందాల మధ్య ఓ చిరునవ్వు విరిసినట్లే అనిపించిందని ఒక యువతి అభిప్రాయపడగా, ఇలాంటి క్షణాలు మనసుకు ఓ ప్రశాంతతను ఇస్తాయి, అని వయోవృద్ధురాలు వ్యాఖ్యానించారు. చింతపల్లిలో అరుదుగా దర్శనమిచ్చే ఈ అస్తమయ దృశ్యం ప్రజలను ఆకర్షించి, మొబైల్ కెమెరాలతో దృశ్యాలను బంధించేందుకు ఉత్సాహాన్ని కలిగించింది. సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో మంది ఆ సుందరతను శాశ్వత జ్ఞాపకంగా మలుచుకున్నారు.

## లోకాసుభిక్షం కోసం పరివారదేవతలకు విశేషపూజలు



**శ్రీశైలం, మే 20 (జనస్వరం) :** శ్రీశైలక్షేత్రంలో మంగళవారాన్ని పురస్కరించుకుని క్షేత్రపరిధిలోని ఉపాలయాలలోని పరివారదేవతలకు దేవస్థానం నిర్వహిస్తున్న సేవలతో భాగంగా లోకాకళ్యాణార్థం సుబ్రహ్మణ్యస్వామికి, బయలు వీరభద్రస్వామికి, నందీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిపించామని కార్యనిర్వాహణాధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. ఆయా పూజలలో ఆలయ అర్చకులు, వేదపండితులు సాంప్రదాయబద్దంగా లోకాసుభిక్షం కోసం శాస్రోక్తంగా మహాసంకల్పాన్ని పఠించినిర్విఘ్నంగా పూజలు జరిగేందుకు మహాగణపతి పూజలు నిర్వహించి సుబ్రహ్మణ్యస్వామికి అర్చకస్వాములు వేదమంత్రోచ్ఛారణలతో పంచామృతాభిషేకం, తదుపరి ఫలోదకం, పాలు, పెరుగు, నెయ్యి తేనె కొబ్బరినీళ్లు వంటి ద్రవ్యాలతో అభిషేకం జరిపారు. అనంతరం అర్చనలు, హారతి పూజలు చేశారు. అదేవిధంగా బయలు వీరభద్రస్వామికి పంచామృతాభిషేకం, ఫలోదక, బిల్వోదక, భస్మోదక, గంధోదక, పుష్పోదకాలతో, మల్లికాగుండంలోని శుద్ధజలాలతో శాస్త్రీకంగా అభిషేకించారు. తదుపరి ప్రత్యేక హారతులు సమర్పించారు. మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కొలువైవున్న నందీశ్వరస్వామికి ఆగమశాస్త్రానుసారంగా ప్రదోషకాల పూజలు నిర్వహించి యధావిధిగా పంచామృతాభిషేకం, అన్నాభిషేకం, పురుషసుక్తం, వృషభసూక్తం వంటి పూజలు జరిపి నానబెట్టిన శనగలను నైవేద్యంగా సమర్పించారు.

## శాంతి నగరంలో సీసీ రోడ్డు ప్రారంభం



**కోయూరు, మే 20 (జనస్వరం) :** మండలంలోని రేవళ్లు పంచాయతీ పరిధిలోని రేవళ్లు కొలనీ, శాంతి నగరంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మాజీ జిసిసి చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఆర్థిక సహకారంతో ప్రారంభించారు. మొత్తం 300 మీటర్ల సీసీ రోడ్డు పనులకు దాదాపు పది లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతకు వాలీబాల్ కిట్లు కూడా లభించాయి, అందరికీ క్రీడాభిమానులుగా ప్రోత్సాహం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ద చూపించారు. కూటమి నేతలలో మేడిపోయిన చిన్న, రేవళ్లు పంచాయతీ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, కొయ్యూరు సర్పంచ్ మా కాడ బాలరాజు, ఐటిడీపీ ఇంచార్జ్ కురుజు శ్రీనువులు, తోట దొరబాబు, మేడిపోయిన సత్తిబాబు, మట్టపర్తి అప్పలరాజు, బేతాళ అప్పారావు, స్వామి, బాచి, నంబర్ పద్మ, పండు, కాంట్రాక్టర్ జలుమూరు చంద్ర, జలుమూరు త్రిమూర్తులు, వీఆర్‌పీ బెన్నమ్మ సహా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమాజ అభివృద్ధి కోసం అందరూ కలసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల జీవితాలను మెరుగుపర్చడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ప్రసాద్ తెలిపారు.

## శంఖవరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు



**శంఖవరం, మే 20 (జనస్వరం) :** శంఖవరం ఆదర్శ పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, అర్హత కలిగిన విద్యార్థులు మే 22 లోగా ఆన్ లైన్‌లో వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటివరకు 220 దరఖాస్తులు అందాయని ఇంచార్జి ప్రిన్సిపల్ డా వైఎస్‌వి కిరణ్ తెలియజేశారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, ప్రవేశాలు మార్కులు ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలియజేశారు. శంఖవరం మోడల్ స్కూల్‌లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇంటర్ రిజల్ట్స్ కూడా బాగా వచ్చాయని, ఈ అవకాశం చివరి రెండు రోజులు మాత్రమే ఉందని, పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఉపాధ్యాయ శిక్షణకు గైర్హాజరైతే శాఖ పరిమాణ చర్యలు తప్పవు : ఎంఈఓ హరిలాల్




**బొంరాస్‌పేట, మే 20 (జనస్వరం) :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం నుండి ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమంపై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి (ఎంఈఓ) హరిలాల్ మాట్లాడుతూ, విద్యాశాఖ ఆదేశించిన ప్రకారం ఉపాధ్యాయులు శాతం హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొన్నారు. గైర్హాజరైన వారికి శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం మౌలిక భాష, గణితంపై పిల్లల ప్రతిస్పందన ఆధారంగా రూపొందించబడిందని, జాతీయ విద్యా విధానం, నిపుణ్ మిషన్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతోందని పేర్కొన్నారు. మూడవ తరగతి నాటికి విద్యార్థులందరూ చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల్లో ప్రావీణ్యం సాధించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు పటిష్టంగా మలచవచ్చని ఎంఈఓ హరిలాల్ వివరించారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ హరిలాల్‌తో పాటు శిక్షణా నిపుణులు, ఎస్జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరంగా జండాలతో మార్మోగిన కైకలూరు

**ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల ర్యాలీ**



**కైకలూరు, మే 20 (జనస్వరం) :** ఆపరేషన్ సింధూర్తో మనం సత్తాచాటమని, ఉగ్రమూకల ఆటకట్టించామని ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. పెహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మన సైనికులు ఆత్మ విశ్వాసం, ధైర్య సాహసాలతో పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్తో విజయ దుందుభి మోగించిన సందర్భంగా భారత త్రివిధ దళాలకు మద్దతుగా నియోజకవర్గ స్థాయిలో మంగళవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నుంచి మార్కెట్ యార్డు వరకు కైకలూరు ప్రధాన రహదారిపై త్రివర్ణ పథాకాలతో మాతరం మాతరం వందేమాతరం అనే నినాదంతో యుద్ధంలో అమరులైన జవానులకు నివాళులు ఘటిస్తూ భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కామినేని మాట్లాడుతూ పహల్గాం దాడి అత్యంత దారుమని, దీనికి ప్రతిగా ఉగ్రమూకలపై భారతీయ సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్తో ప్రపంచ దేశాలకు మన సామర్థ్యం ఏంటో తెలిసిందన్నారు. చాలా దేశాలు మనకు మద్దతుగా నిలిచినా ఎవరి సాయం తీసుకోకుండా మన దగ్గర ఉన్న ఆయుధ సంపత్తిని వినియోగించి దేశంసత్తా చాటిందన్నారు. దురదృష్టవశాత్తూ మన జవాన్ లు యుద్ధ భూమిలో వీర మరణం పొందారని, వారికినివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. వీర మరణం పొందిన మురళీనాయక్, సైనికుల త్యాగాన్ని దేశం మరవదన్నారు. నేడు మనం చేస్తున్న ప్రతి కార్యక్రమం సరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. నేడు తామంతా శాంతియుతంగా జీవితం కొనసాగిస్తున్నామంటే, శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తున్నామంటే అందుకు కారణం సైనికులు, సైనికాధికారులు చొరవవల్లేనని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న సువిశాల భారతదేశంలో భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలు, భిన్న మతాలు, భిన్న కులాలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులమేనని అన్నారు. మనందరం గౌరవంగా భావించే స్త్రీల నుదటన ఉగ్రవాదులు సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్ట ముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని ఎమ్మెల్యే డా. కామినేని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్తో ఉ గ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నెలబెట్టారని తెలిపారు. శాంతి కాముక దేశమైన భారత్‌లో భారతీయులు కోరుకునేది శాంతి అన్నారు. తీవ్రవాదులు భారత్ పై దండెత్తితే ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన ప్రధాన మోదీకి, ఆయనకు సహకరించిన జవాన్‌లకు సెల్యూట్ చేస్తున్నామని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నిర్మూలించడమే ధ్యేయంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ర్యాలీలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర అవగాహన డ్రైవ్



**విజయవాడ, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో మే 22న నిర్వహించనున్న హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా, నేడు విజయవాడ ఎంజీ రోడ్డులో బీజేపీ నాయకులు డాక్టర్ తరుణ్ కాకాని నాయకత్వంలో అవగాహన డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ప్రజల్లో బైక్, ఆటో, కార్ స్టిక్కర్లు, జెండాలు, బ్యానర్లను పంపిణీ చేశారు. డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, మే 22న సాయంత్రం 4:30 గంటలకు బీఆర్‌టిఎస్ రోడ్డులోని హనుమాన్ నగర్ నుండి మిల్క్ ఫ్యాక్టరీ జంక్షన్ వరకు డిజే సౌండ్‌తో కూడిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. హిందూ మత విశ్వాసాలను ప్రతిబింబించే ఈ శోభాయాత్రలో హిందువులందరూ పాల్గొని తమ సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ, బీజేపీ కేడర్ పూర్తి స్థాయిలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన డ్రైవ్‌లో తొర్లికొండ సీతారామయ్య, చిరుమామిళ్ల శ్రీనివాస్, కామేశ్వరరావు, గుణదల మండల అధ్యక్షుడు పవన్ కుమార్, వర ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జెసిటీ కాలేజీలో పులివెందుల విద్యార్థినికి ఫస్ట్ ర్యాంక్




**పులివెందుల, మే 20 (జనస్వరం) :** పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు నూరుల్లాహ్ కుమార్తె షేక్.నాఫియా తబస్సుమ్ అన్నా యూనివర్సిటీకి అనుసంధానమైన జె.సి.టీ కాలేజీలో ఫస్ట్ ర్యాంక్ సాధించి రెండు స్వర్ణ పథకాలను కైవసం చేసుకుందని తండ్రి నూరుల్లాహ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెసిటి ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ కోయంబత్తూర్లో ఈ.సీ.ఈ పూర్తి చేసి కాలేజీలోని ఫస్ట్ ర్యాంక్ వచ్చిన శుభ సందర్భంలో కాలేజీ యాజమాన్యం రెండు స్వర్ణ పథకాలను బహుకరించింనట్లు షేక్ నాఫియా తబస్సుమ్ తండ్రి పులివెందుల వాసి జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి విద్యార్థి ఇష్టపడి ఉన్నత చదువులు చదివి అటు కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వోల్గా ఆర్చరీ అకాడమీకి విలువిద్య పరికరాల అందజేత

**పీ4 దత్తత కార్యక్రమంలో భాగంగా నూతన సహకారం**



**విజయవాడ, మే 20, (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని వోల్గా ఆర్చరీ అకాడమీకి ఈరోజు విలువిద్య (ఆర్చరీ) పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేయడం జరిగింది. ప్రముఖ ఆర్చరీ కోచ్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ అకాడమీకి, P4 (Public-Private-People-Partnership for Progress) కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఐఏఎస్ ఈ పరికరాలను అందించారు. గత ఏడాది వచ్చిన వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన యువ ఆర్చర్లకు శిక్షణ కొనసాగించేందుకు అకాడమీకి అవసరమైన సమ్మేళనం, లక్ష్య ముఖ పరికరాలు (100 చొప్పున) ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మార్గదర్శి"గా వ్యవహరిస్తున్న డాక్టర్ తరుణ్ కాకానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాక, మార్రిబందం గ్రామాన్ని గతంలో దత్తత తీసుకున్న ఎన్టీఆర్ జిల్లా "మార్గదర్శి" సంస్థ 2017లో ఉత్తమ స్మార్ట్ విలేజ్ పార్టనర్ అవార్డు పొందినదిగా గుర్తుచేశారు. రాష్ట్రంలోని కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు, రోటరీ, లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు కూడా దత్తత పథకాన్ని చేపట్టి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, అమరావతి బోటింగ్ క్లబ్ తరఫున వరద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల విరాళాన్ని అందించామని గుర్తు చేశారు. అలాగే, ఎన్టీఆర్ జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా, ఖేలో ఇండియా సభ్యుడిగా తాను క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. చెరుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ, సకాలంలో సహాయాన్ని అందించినందుకు దాతలకు, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా అభ్యాసకులకు శిక్షణ కొనసాగించేందుకు మరింత సహాయం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వోల్గా ఆర్చరీ అకాడమీ సభ్యులు, కోచ్‌లు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



**శ్రీశైలం, మే 20 (జనస్వరం) :** శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డా.వెంకటజ్యోతిర్మయి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్వామివార్ల దర్శనార్థమై మంగళవారం ఉదయం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు అర్చక వేదపండితులు ఆలయ సంప్రదాయంలో భాగంగా స్వాగతం పలికారు. వీరు మల్లికార్జునస్వామి వారికి విశేష రుద్రాభిషేకం, శ్రీభ్రమరాంబదేవికి విశేష కుంకుమార్చనాదివిశేష పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ సంప్రదాయంలో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపములో న్యాయమూర్తి దంపతులకు అర్చక వేదపండితులు ఆశీర్వచనాలు వల్లించగా కార్యనిర్వహణాధికారి స్వామివార్ల శేషవస్త్రాలను, స్వామివార్ల జ్ఞాపిక, ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## శ్రీశైలం డ్యాంపై జలసంఘం కార్యాచరణ

**జలాశయాన్ని పరిశీలించిన పూణే శాస్త్రవేత్తలు..**



**శ్రీశైలం, మే 20 (జనస్వరం) :** శ్రీశైలం జలాశయం వద్ద దెబ్బతిన్న అప్రోచ్ రోడ్, టెయిల్ ఎండ్ ప్రాజెక్టు, ప్లంజ్‌పూల్ పరిస్థితులపై కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) కార్యాచరణ చేపట్టింది. పూణేకు చెందిన ప్రముఖ సైంటిస్టు హనుమంతప్ప సారథ్యంలోని ఐదుగురు శాస్త్రవేత్తల బృందాన్ని సోమవారం ప్రాజెక్టు వద్దకు పంపింది. ఈ బృందం గురువారం (22వ తేదీ) దాకా అక్కడే ఉండి అధ్యయనం చేస్తుంది. జలసంఘం అధ్యయనం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయాలని జలవనరుల శాఖ గతంలో పదే పదే కోరినా ఆర్థిక శాఖ దాటవేస్తూ వచ్చింది. ఇటీవల పత్రికలలో వచ్చిన సమాచారం మేరకు సీఎం చంద్రబాబు స్పందించడంతో ఆర్థికశాఖ దిగొచ్చింది. గత శుక్రవారం రూ.50 లక్షలు విడుదల చేసింది. గతనెల 29, 30 తేదీల్లో జల సంఘం ఇంజనీర్ల బృందం, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎసఏ) చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలోని బృందం శ్రీశైలం జలాశయం వద్ద పర్యటించాయి. ఇవి అధ్యయనం చేసేంతవరకు.. డ్యాం స్పిల్‌వే ముందు ఏర్పడిన భారీ గొయ్యిపైనే కేంద్ర రాష్ట్రాలు ఆందోళన చెందేవి. అయితే పైబృందాల అధ్యయనంలో దానికంటే పెను ప్రమాదం పొంచి ఉన్నట్లు తేలింది. డ్యాం పునాదుల వద్ద ఏర్పాటు చేసిన స్టీల్ సిలెండర్లు దెబ్బతినడం, ప్రాజెక్టు రాతి గోడలకు ఎలాంటి సిమెంట్ రివిటింగ్ లేకపోవడం, అప్రోచ్ రోడ్ దెబ్బతినడం, డ్యాంను అనుకుని ఉన్న కొండరాళ్లు కోతకు గురికావడం వంటివి బయటపడ్డాయి. తొలుత వీటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని.. లేదంటే ఆనకట్టకే భారీ ముప్పని అనిల్ జైన్ ఏకంగా జలవనరుల శాఖకు లేఖ రాశారు. దీంతో ప్రభుత్వం బిత్తరపోయింది. పునరుద్ధరణ చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టింది. ఈ క్రమంలోనే హనుమంతప్ప నేతృత్వంలో అధ్యయనం చేయనుంది.

## యురేనియం ప్రాంత ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

**టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి**



**పులివెందుల, మే 20 (జనస్వరం) :** యురేనియం ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి హామీ ఇచ్చారు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం ఎం తుమ్మలపల్లి సమీపంలోని యురేనియం ప్రాజెక్టును మంగళవారం ఆయన సందర్శించారు. ప్రాజెక్టునకు సంబంధించిన టైలింగ్ పాండు వల్ల ఎదురవుతున్న సమస్యలను సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో యురేనియం ప్రాంత ప్రజలు బీటెక్ రవికి వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన యురేనియం ప్రాజెక్టు పరిధిలోని టైలింగ్ పాండును పరిశీలించారు. టైలింగ్ పాండు ఎత్తుపోతే ఇబ్బందులకు గురవుతామని ఆ ప్రాంత ప్రజలు బీటెక్ రవి ఎదుట వాపోయారు. ప్యాకేజీ, పునరావాసం తదితర అంశాలను బీటెక్ రవికి విశదీకరించారు. ఇందుకు స్పందించిన బీటెక్ రవి మాట్లాడుతూ యురేనియం ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా యురేనియం ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన వెల్లడించారు.

# జగన్ హయాంలో రహదారులు గుంతల కూపమై ప్రజల ప్రాణాలు బలికొన్నాయి

**టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య**

మంగళగిరి, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర రహదారులు గుంతలతో నిండి ప్రజల ప్రాణాలను బలితీసుకున్నాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య మండిపడ్డారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "జగన్ రెడ్డి పాలనలో కనీసం రహదారుల మరమ్మతులు చేయలేదు. ఫలితంగా లక్షా పదిహేను వేల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 43 వేలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది పాలనలో ఉన్న నిర్లక్ష్యం, అక్రమ ధోరణికి నిదర్శనం. ప్రజల సురక్షకే కాకుండా, అభివృద్ధికే పట్టించుకోని ప్రభుత్వం వైసీపీది" అని ఆనంద్ సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం, 2019–2024 మధ్యకాలంలో రాష్ట్రంలోని రహదారుల నిర్వహణ పూర్తిగా పట్టించుకోలేదు. రూ.500 కోట్లు కేటాయించినా కేవలం రూ.10 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అదే సమయంలో, టీడీపీ హయాంలో 2014–19లో మాత్రం 26,000 కి.మీ. సీసీ రహదారులు, 22,000 కి.మీ. బిటుమిన్ రహదారులు నిర్మించబడ్డాయి. అదనంగా 6,000 కి.మీ. రాష్ట్ర, జాతీయ రహదారులకు ప్రణాళికలు రూపొందించబడ్డాయని తెలిపారు.



**జగన్ అభివృద్ధి ప్రాజెక్టులకు అడ్డుపడ్డాడు :**
ఆనంద్ సూర్య వ్యాఖ్యానిస్తూ, టీడీపీ హయాంలో కుదిరిన రూ.4,944 కోట్ల ఏఐబీ రహదారి ప్రాజెక్టును జగన్ రద్దు చేశాడని, అమరావతి – అనంతపురం ఎక్స్‌ప్రెస్ వే, అమరావతి రింగ్ రోడ్డును సైతం నిలిపివేశాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30,000 కి.మీ. రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నా, వాటిని మరమ్మతు చేయాలనే నిబద్ధత వైసీపీ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు.

**గుంతల రహిత రహదారులు – చంద్రబాబు సంకల్పం :**
టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే 'గుంతల రహిత రహదారులు' అనే కార్యాచరణను ప్రారంభించారని తెలిపారు. సంక్రాంతి పండుగకు ఊళ్లకు వచ్చే ప్రతి వ్యక్తికి మంచి రహదారులు కల్పించాలన్నదే చంద్రబాబు సంకల్పమని చెప్పారు. అనకాపల్లిలో సీఎం స్వయంగా గుంతలు పూడ్చిన దృశ్యాలు ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమన్నారు. ఈ దిశగా ఇప్పటికే రూ.861 కోట్లతో 20,058 కి.మీ. గుంతల రహదారులు మరమ్మతు చేయబడ్డాయని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.55,000 కోట్లతో 2,376 కి.మీ. జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో 652 కి.మీ. పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా 2,640 చోట్ల శిథిల వంతెనలు, కల్వర్టుల పునర్నిర్మాణానికి రూ.5,460 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు.

**ముందున్న అభివృద్ధి దారులు :**
మచిలీపట్నం – విజయవాడ మార్గాన్ని ఆరు లైన్ల రహదారిగా విస్తరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయని, బందర్ పోర్ట్ నుండి సరుకు రవాణా బలోపేతానికి ఇది దోహదపడుతుందని వివరించారు. హైదరాబాద్ – అమరావతి మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవేకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, విజయవాడ – ఖమ్మం మధ్య జాతీయ రహదారి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. అమరావతి చుట్టూ 70 మీటర్ల వెడల్పుతో ఆరు లైన్ల రింగ్ రోడ్డుకు డీపీఆర్ సిద్ధమైందని, కేంద్రం అనుమతితో పనులు ప్రారంభించబోతున్నామని చెప్పారు. భారతమాల పథకం కింద రూ.6,280 కోట్లతో 7 నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారుల విభాగంలో రూ.3,296 కోట్లతో 1,307 కి.మీ. రహదారి నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**"రహదారులే అభివృద్ధికి మార్గం" :**
రహదారులే రాష్ట్ర అభివృద్ధికి సోపానాలని, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పరిశ్రమలకు కనెక్టివిటీ కల్పించడంలో ఇవి కీలకమని పేర్కొన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఈ రంగానికి రూ.8,700 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిందని వివరించారు. మాట్లాడుతూ, "నందనవనంలా ఆంధ్రప్రదేశ్‌ను ఉంచుకోవాలంటే, అభివృద్ధికి అడ్డు దుష్ట శక్తులను ప్రజలు తుంగలో తొక్కాలి. రాష్ట్రం కోసం నిత్యం కృషి చేసే చంద్రబాబు నాయుడి నాయకత్వంలోనే సువర్ణాంధ్ర సాధ్యమవుతుంది" అని వేమూరి ఆనంద్ సూర్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ టవర్ల ఆధునీకరణకు పవర్ కట్ మూడు గంటలు

- విద్యుత్ అంతరాయం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం5 గంటల మధ్య 15 రోజులపాటు
- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల విద్యుత్ డిమాండ్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు టవర్లు లైన్లు ఆధునీకరణ వంటి పనుల నిర్వహణ నిమిత్తం జిల్లాలో రామచంద్రపురం డివిజన్, కొత్తపేట డివిజన్లోని ఆత్రేయపురం రావులపాలెం కొత్తపేట మండలాల్లో మినహా మిగిలిన మండలాలలో విద్యుత్ పవర్ కట్ ముందుగా నిర్దేశించిన గ్రామాలలో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఏపీ ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి విద్యుత్ టవర్లు ఏర్పాటు సందర్భంలో విద్యుత్ పవర్ కట్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 90 టవర్లు వేయాల్సి ఉండగా ఇప్పటివరకు 60 టవర్లు నిర్మించినట్లు మిగిలిన 30 టవర్లు నిర్మాణానికి సంబంధించి రోజుకు రెండు చొప్పున నిర్మించనున్నట్లు తెలిపారు వీటిని నిర్మాణ సందర్భంలో విధించే విద్యుత్ అంతరాయ సమయాలను, గ్రామాలను ముందుగా తెలియజేయడం జరుగుతుందని ఆ మేరకు వినియోగదారుల సహకరించాలన్నారు. విద్యుత్ అంతరాయాలను ఉదయం 11 గంట నుండి 5 గంటల మధ్య సమయంలో విధించడం జరుగుతుందన్నారు.సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్న నేపథ్యంలో ఈ విద్యుత్ అంతరాయాలను ప్రకటిస్తారన్నారు. స్థానిక విద్యుత్ అవసరాలలో 20 శాతం మేర ఈ పనుల నిమిత్తం కోత విధించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి విద్యుత్ అంతరాయాలు (పవర్ కట్లు) విధించలేదని ఆయన స్పష్టం చేశారు. ఏపీ ట్రాన్స్కో అధికారులు టవర్లు నిర్మాణ సందర్భంలో విధించే విద్యుత్ అంతరాయాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ముందుగా తెలియజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రొటేషన్ పద్ధతిలో ఎవరికి పెద్దగా ఇబ్బందులు లేకుండా ఒక సబ్ స్టేషన్లో ఉన్న నాలుగు పీడర్లు ఉంటే రోజు కొక పీడర్ చొప్పున ఒక గంట పాటు విద్యుత్ అంతరాయాన్ని విధించడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగానికి ఎటువంటి విద్యుత్తు అంతరాయాలను విధించరాదని 24/7 త్రాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా ఉండాలని ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లును ఆదేశించారు. సరాసరిన కేవలం అమలాపురం డివిజన్లో మాత్రమే 24 గంటల వ్యవధిలో కేవలం 3 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఏపీ ట్రాన్స్కో విశాఖపట్నం జోనల్ చీఫ్ ఇంజనీర్ బి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు లైన్ ఆధునీకరణ వంటి పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయాలను15 రోజులు పాటు విధించడం జరుగుతుందన్నారు. దీనికి విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్సీ ఎస్. రాజబాబు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి,ఇరు విభాగాల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుజనా చౌదరిను పరామర్శించిన జనసేన నేత సామినేని ఉదయభాను

**హైదరాబాద్‌లోని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నేతలు**



**హైదరాబాద్, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** వీడియో సిగ్గుతో కూడిన క్షతగాత్రం నుంచి కోలుకుంటున్న టీడీపీ ఎమ్మెల్యే సుజనా చౌదరిను మంగళవారం మాజీ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన సుజనా చౌదరికి వైద్యులు సర్జరీ నిర్వహించి విశ్రాంతి సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ ప్రముఖులు ఆయనను పరామర్శిస్తున్నారు.ఈ మేరకు సామినేని ఉదయభాను, జనసేన నేతల బృందంతో కలిసి హైదరాబాద్‌లోని సుజనా నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, పార్టీ నేతలు గంజి పవన్, సమతం సత్తిబాబు, 99 టీవీ సీఈఓ కోడూరు గణేష్, జర్నలిస్ట్ బ్రహ్మానాయుడు తదితరులు ఉదయభానుతో కలిసి పాల్గొన్నారు.

## తిరుమల కొండపై పచ్చదనం పెంపుతోపాటు ఆలయాల అభివృద్ధికి టీటీడీ పలు కీలక నిర్ణయాలు

- తిరుమలలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం



**తిరుమల, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** తిరుమల కొండపై పచ్చదనాన్ని మరింత పెంచడంతోపాటు ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకై టీటీడీ ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించగా, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలను టీటీడీ ఈవో జె. శ్యామలరావు మీడియాకు వెల్లడించారు.

**తిరుమల పచ్చదనం లక్ష్యంగా భారీ ప్రణాళిక :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో పచ్చదనాన్ని 68.14 శాతం నుంచి 80 శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వ అనుమతితో దశలవారీగా అటవీ శాఖకు రూ.1.74 కోట్లు (2025–26), రూ.1.13 కోట్లు (2026–27), రూ.1.13 కోట్లు (2027–28) విడుదల చేయనున్నారు.

**ఆలయాల అభివృద్ధికి సాంకేతిక ప్రణాళికలు :**
తిరుచానూరు, అమరావతి, నారాయణవనం, కపిలతీర్థం, నాగాలాపురం, ఒంటిమిట్టలోని ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక రూపొందించేందుకు ఆర్కిటెక్ట్‌ల సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

**విశ్రాంత భవనాల పేరు మార్పులు :**
తిరుమలలోని విశ్రాంతి భవనాల పేర్ల మార్పు విషయంలో మిగిలిన ఇద్దరు దాతలు స్పందించకపోవడంతో పేర్లను టీటీడీ నిర్ణయించనుంది. సైనిక్ నివాస్ పేరు విషయంలో భారత ఆర్మీతో చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

**క్యాంటీన్ల లైసెన్సు – నాణ్యమైన ఆహారంపై దృష్టి :**
బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజు నిర్ధారణకు ఆమోదం తెలిపింది. భక్తులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఈ సేవల నిర్వహణ ఇవ్వాలని నిర్ణయించారు.

**ఆకాశగంగ, పాపవినాశనంలో సదుపాయాల అభివృద్ధి :**
ఈ ప్రాంతాల్లో భక్తుల సంఖ్య పెరుగుతున్నందున ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేలా ప్రణాళిక రూపొందించనున్నారు.

**స్విమ్స్ ఆసుపత్రికి భారీ ఆర్థిక సాయం :**
రాయలసీమలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తున్న తిరుపతి స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రూ.60 కోట్లతో పాటు అదనంగా రూ.71 కోట్లు విడుదల చేయనున్నారు. డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అలాగే 85 శాతం పూర్తైన ఆసుపత్రి భవనాలు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. శ్రీవారి వైద్య సేవను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.

**అన్యమతస్తుల బదిలీపై చర్యలు :**
టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్తుల బదిలీకి ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం తెలిపారు.


**అలయ భద్రత కోసం యాంటీ డ్రోన్ టెక్నాలజీ :**
తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా యాంటీ డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై నిర్ణయం తీసుకుని, అధికారులకు తదుపరి చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.

**అన్నదాన సేవల విస్తరణ – ఒంటిమిట్ట :**
ఒంటిమిట్ట ఆలయంలో భక్తులకు అన్నదాన సేవలను మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

**తుళ్లూరులోని ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు :**
తుళ్లూరు మండలం అనంతవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లను కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.

**డీడీ నెక్ట్స్ లెవెల్ చిత్రంపై చట్టపరమైన చర్య :**
శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవెల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## రేపు తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు



**తిరుపతి, మే 20 (జనస్వరం) :** ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళ దశమినాడు తిరుమల క్షేత్రంలో ఘనంగా నిర్వహించే హనుమజ్జయంతి వేడుకలు గురువారం 22న టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహించనుంది. శ్రీవారి ఆలయానికి ఎదురుగానున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి, కాలినడకబాటలో ఏడవ మైలు వద్ద ఉన్న శ్రీప్రసన్న ఆంజనేయస్వామి వారికి కూడా హనుమజ్జయంతి నాడు ప్రత్యేక పూజలు జరగనుంది. తిరుమలలోని జాపాలి తీర్థంలో కూడా హనుమజ్జయంతి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా సాంప్రదాయానుసారం టీటీడీ తరపున శ్రీ జపాలి హనుమాన్ కు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కాగా మొదటి ఘాట్‌రోడ్డులోని ఏడవమైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి అదే రోజు సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టీటీడీ భక్తులు, స్థానికుల సౌకర్యార్థం ఉచిత రవాణా సౌకర్యాన్ని తిరుమల నుండి ఏడో మైలుకు, తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తుంది.

# జగ్గయ్యపేట, నందిగామలో 2000 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ రాబోతుంది

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- జగ్గయ్యపేటలో టీడీపీ మినీ మహానాడు ఘనంగా నిర్వహణ
- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు
- నెట్టెం రఘురామ్ జన్మదిన వేడుకలలో నేతల సందడి



**జగ్గయ్యపేట, మే 20 (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలో మంగళవారం జరిగిన నియోజకవర్గ స్థాయి టీడీపీ మినీ మహానాడు సమావేశం అట్టహాసంగా జరిగింది. చిల్లకల్లు రోడ్డులోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. సభ ప్రారంభంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నెట్టెం రఘురామ్ జన్మదినం సందర్భంగా ఆయన్ను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నూతన కార్యవర్గానికి ఎంపీ శివనాథ్ అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నియోజకవర్గానికి చెందిన వార్డ్ ఇన్‌చార్జులు, వార్డ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకుల పేర్లను ప్రకటించారు. పలు అభివృద్ధి తీర్మానాలు ప్రవేశపెట్టగా, ఎంపీ శివనాథ్ అవన్నీ ఆమోదించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, జగ్గయ్యపేట నియోజకవర్గంలో పరిశుభ్రత కోసం "స్వచ్ఛంద్రా" ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైందన్నారు. జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లో 2000 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు సర్వే పూర్తయిందని, త్వరలో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభమయ్యే అవకాశముందని ఆయన వెల్లడించారు. ఈ పార్క్ యువతకు ఉపాధిని కల్పించేందుకు కీలకంగా మారుతుందని చెప్పారు. పోలంపల్లి, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకాల సమస్యలు పరిష్కారానికి రెండు నెలల్లో బడ్జెట్ విడుదల చేస్తామని, జగ్గయ్యపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సంబంధించి డీపీఆర్ సిద్ధమైందని, బడ్జెట్ మంజూరు త్వరలో జరుగుతుందని తెలిపారు. వైకుంఠపురం – అమరావతి మధ్య కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం జరిగితే, జగ్గయ్యపేట – నందిగామ అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని, సాగునీరు – తాగునీటి సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. అమరావతికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతాలకు భవిష్యత్తులో అభివృద్ధి అవకాశాలు విస్తరించనున్నాయని వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేస్తూ, టీడీపీ తిరిగి అధికారంలోకి రావడంలో వారి పాత్ర అమోఘమన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 43 ఏళ్ల క్రితం స్థాపించిన టీడీపీ పేదలకు కూడు, గూడు, నీడ కల్పించిన గొప్ప పార్టీగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 వంటి వినూత్న కార్యక్రమాలతో పేదరికం లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పార్టీ కోసం శ్రమించే నేతలకు అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకుడు దొంతు చిన్న, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్ట వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య, మేక వెంకటేశ్వరరావు, గండ్రాయి ప్రసాద్, తోట నాగమల్లేశ్వరరావు, మన్నే కళావతి, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, అమ్మనబోయిన రాణి, కన్నబోయిన రామలక్ష్మి, షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రులు ఆంధ్ర కేసరి, బ్రహ్మానంద రెడ్డిలకు నివాళి



**పులివెందుల, మే 20 (జనస్వరం) :** మాజీ ముఖ్యమంత్రులు స్వర్గీయ ప్రకాశం పంతులు వర్ధంతిని, కాసు బ్రహ్మానంద రెడ్డి వర్ధంతిని మంగళవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమర యోధునిగా, ఆంధ్ర రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా, సమైక్య మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారన్నారు. సైమన్ కమీషన్ కు ఎదురొడ్డి ఆంధ్ర కేసరిగా పేరు గాంచారన్నారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజి ఆయన మానస ప్రాజెక్టు. ఆయన బట్టలు ఆయనే ఉతుక్కునే వారట. అంతటి నిరాడంబరుడు. స్వర్గీయ కాసు బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర మంత్రిగా,ముఖ్య మంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నరుగా, ఏఐసీసీ అధ్యక్షునిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. ఆయన గొప్ప పరిపాలనా దక్షుడు. సిసలైన సమైక్యతా వాది. బీసీలకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన బీసీ ల దేవుడు. ఈనాడు లక్షలాది మంది బీసీలు ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు పొంది, ఉన్నత ప్రమాణాలతో జీవించేటందుకు కారణం ఆయన కల్పించిన రిజర్వేషన్లు అని తులసి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, వేమా రాజా, వేమయ్య, మదార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల గోడ సమస్యకు పరిష్కారం

- విజయనగరం 9వ డివిజన్‌లో 4 లక్షల వ్యయంతో గోడ పునర్నిర్మాణం
- కృషి చేసిన జనసేన యువ నాయకుడు హుస్సేన్ ఖాన్
- ధన్యవాదాలు తెలిపిన పాఠశాల విద్యార్థులు



**విజయనగరం, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** నగరంలోని 9వ డివిజన్‌లో ఉన్న ఉర్దూ మాధ్యమ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో కూలిపోయి పాఠశాల అస్తవ్యస్తంగా మారింది. నలుగురు విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన ఈ సమస్యను అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిర్మాణం కొనసాగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, జనసేన పార్టీ యువ నాయకుడు, ఉత్తరాంధ్ర ఎన్నికల కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ అభ్యర్థి హుస్సేన్ ఖాన్ ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)ల దృష్టికి తీసుకెళ్లారు. వారి సమన్వయంతో రూ.4 లక్షల వ్యయంతో గోడ పునర్నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానిక ప్రజలు హుస్సేన్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. "ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేసే నాయకుడు హుస్సేన్ ఖాన్," అని వారు ప్రశంసించారు.

# వివిధ మోసాలపై పౌరుల నుంచి వెల్లువెత్తిన అర్జీలు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో విన్నవనలు, వేధింపులపై బాధితుల గళం



**మంగళగిరి, మే 20 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మోసాలు, వేధింపులు, భూముల ఆక్రమణలు, నిధుల దుర్వినియోగాలపై పౌరుల నుంచి అనేక అర్జీలు వెల్లువెత్తాయి. మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతీ, ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ స్వయంగా అర్జీలు స్వీకరించి బాధితులను పరామర్శించారు.

– పల్నాడు జిల్లా గురజాల మండలానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేస్తూ, జూటూరు ప్రాంతానికి చెందిన రంగమోహన్ రెడ్డి అనే వ్యక్తి తనను ఫేస్‌బుక్ ద్వారా పరిచయం చేసుకొని పెళ్లి చేస్తానని నమ్మించి శారీరకంగా వాడుకొని, రూ.8 లక్షలు తీసుకొని కాపురానికి తీసుకెళ్లకపోగా, కులం పేరుతో దూషిస్తున్నాడని వాపోయింది. అతని కుటుంబ సభ్యులు తనను చంపుతామని బెదిరిస్తున్నారని పేర్కొంటూ పోలీసుల ద్వారా న్యాయం జరగాలని కోరింది.

– అన్నమయ్య జిల్లా పీలేరు మండలం కోటపల్లి గ్రామానికి చెందిన పుండు జోతా జయచంద్ర మాట్లాడుతూ, తమ పొలం అని నమ్మించి సంబంధం లేని భూమిని అమ్మి, రూ.40 లక్షలకు పైగా మోసం చేసిన యస్ మల్లంగ్ షా, పఠాన్ మౌలాల, మునేంద్ర లాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

– పల్నాడు జిల్లా గురజాలకు చెందిన కడియం కోటేశ్వరరావు తన తండ్రి పేరుమీద ఉన్న భూమిని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బంధువు హనిమిరెడ్డి ఆధ్వర్యంలో ఆక్రమించుకున్నారని, కలెక్టర్ కార్యాలయంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని పేర్కొన్నారు.

– ఏలూరు జిల్లా చాట్రాయి మండలం నరసింహరావుపాలెం, గుడిపాడు గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ, తమ గ్రామ కోఆపరేటివ్ సొసైటీలో గత ప్రభుత్వ కాలంలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిపై దర్యాప్తు జరిపి దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని కోరారు.


– శ్రీకాకుళం జిల్లాకు చెందిన డ్వాక్రా సంఘాల సమాఖ్య సభ్యులు తమ విన్నవనలో పేర్కొన్నదేమనగా, గత ప్రభుత్వంలో జిల్లా డ్వాక్రా గ్రూపులకు రుణాల మంజూరులో భారీ అవకతవకలు చోటు చేసుకున్నాయని, అప్పటి ఎస్బీఐ ఆర్ఎం టీఆర్ఎం రాజు తన అనుచరుల సహాయంతో సంఘాలెరిగి రుణాలు పెట్టి డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన రామ్ సింగ్ కృష్ణవేణి అనే మహిళ మాట్లాడుతూ, కంద్రు మీనా అనే మహిళ మహిళా మండలిలో ఉద్యోగం ఇప్పిస్తానని, తన అప్పుల్లో ఉన్న అల్లుడికి సాయం చేస్తానని నమ్మబలికి రూ.4 లక్షలు తీసుకొని మోసం చేసిందని తెలిపారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిభా భారతీ, మన్నవ మోహన్ కృష్ణ స్పందిస్తూ, బాధితుల ఫిర్యాదులపై తగిన విచారణ జరిపించి, న్యాయం జరగేలా సంబంధిత అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పేందుకు అవకాశం కల్పించడమే ఈ వినతుల స్వీకరణ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.

# పోటీ పరీక్షల కోసం రెండు నెలల ఉచిత శిక్షణ తరగతులు


- విద్యార్థులకు గొప్ప అవకాశం
- గ్రూప్-1, గ్రూప్-2, బ్యాంకింగ్, ఏపీపీఎస్సీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్



**నంద్యాల, మే 20 (జనస్వరం) :** నంద్యాల జిల్లా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు రెండు నెలల పాటు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల (అటానమస్), శ్రీనివాసనగర్, నంద్యాల, శ్రీ రాజరాజేశ్వరి కోచింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కోచింగ్ తరగతుల్లో గ్రూప్–1, గ్రూప్–2, బ్యాంకింగ్, ఏపీపీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి సమగ్ర శిక్షణ అందించబడనుంది. రాష్ట్ర స్థాయిలో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, సమగ్ర కోర్సు కవరేజ్, మెటీరియల్, మెంటార్‌షిప్‌తో ఈ తరగతులు రూపొందించబడ్డాయని డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు, ఎంఎస్ ఆఫీస్, సీ లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్, టాలీ విత్ జీఎస్టీ, వెబ్ డిజైన్ వంటి ఉపయుక్తమైన కోర్సులను కూడా ఈ అవకాశంలో పొందవచ్చని కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి తెలిపారు. ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ముందుగానే తమ పేర్లు శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కేబీవీ సుబ్బయ్య సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్: 99852 40952 ద్వారా సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ఎ.ఎస్. ప్రగతి రెడ్డి పాల్గొన్నారు. "ఈ అవకాశాన్ని వినియోగించుకోండి %–% మీ లక్ష్యాన్ని చేరుకోండి" అని కళాశాల యాజమాన్యం పిలుపునిచ్చింది.

# సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో సీఎం చంద్రబాబును కలవనున్నాం

- ఎంపీ కేశినేని శివనాథ్
- సెంట్రల్ నియోజకవర్గంలో మినీ మహానాడు
- పాల్గొన్న ఎమ్మెల్యే బొండా



**విజయవాడ, మే 20 (జనస్వరం) :** స్థానిక సెంట్రల్ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సంబంధించి సీఎం చంద్రబాబునాయుడిని త్వరలో కలవనున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రకటించారు. మంగళవారం సింగ్ నగర్‌లోని షాదీఖానాలో టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ చిన్ని, విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరై నేతలు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. కార్యక్రమ ప్రారంభంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన పలు తీర్మానాలను ప్రవేశపెట్టిన ఎమ్మెల్యే బొండా ఉమా వాటికి ఎంపీ కేశినేని శివనాథ్ ఆమోదం తెలిపారు. అలాగే నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ ఇంచార్జీలు, అనుబంధ సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ "2014–19 మధ్య బొండా ఉమా నాయకత్వంలో ఎంత అభివృద్ధి జరిగిందో, ఇప్పుడది మించిన అభివృద్ధికి మేము కృషి చేస్తాం. సింగునగర్ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా మరో ఫ్లైఓవర్ కోసం కృషి చేస్తున్నాం. గుణదల వద్ద ఉలవచారు వంతెన సమీపంలో ఆగిపోయిన 1 నెంబరు ఆర్వోయుబీ, డాన్ బోస్కో స్కూల్ దగ్గర 316 నెంబరు ఆర్వోయుబీ పనులకు రైల్వే బోర్డు అనుమతి వచ్చింది. మహానాడు ముగిసిన వెంటనే సీఎం చంద్రబాబును కలిసి పనుల వేగవంతంపై చర్చిస్తాం" అని వివరించారు. ఇప్పటి ప్రభుత్వ లక్ష్యం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతేనని, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా టిడిపి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పార్టీని పటిష్ఠం చేసేందుకు ప్రతి కార్యకర్త పట్టుదలతో పనిచేస్తున్నారని, సెంట్రల్ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో మొదటి నియోజకవర్గ స్థాయి మినీ మహానాడుకు సెంట్రల్ నియోజకవర్గం వేదిక కావడం గర్వంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ప్రజాసమస్యలపై పోరాడినట్టు, అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం తాము శ్రమిస్తున్నామన్నారు.

# వస్తువులను తూకం వేసుకోవడంతో మోసాలకు చెక్

ప్రపంచ మెట్రాలజీ దినోత్సవంలో వక్తలు



**తిరుపతి, మే 20 (జనస్వరం) :** ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగినప్పటికీ ప్యాకుల్లోని వస్తువులు, ద్రవ పదార్థాల(పెట్రోలు, నూనెలు వంటివి) తూకాల్లో మోసాలకు చెక్ పడాలంటే ప్రతి వినియోగదారుడు కొనుక్కునే వస్తువులను విధిగా తూకం వేయించుకోవాలని రాష్ట్రీయ వినియోగదారుల సొసైటీ కార్యదర్శి పావులూరు చిట్టిబాబు సూచించారు. "ప్రపంచ మెట్రాలజీ దినోత్సవ" అవగాహన కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం ఆముదాల గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళా సంఘాలు, అంగన్వాడీ కేంద్రాల సిబ్బందికి తూనికలు – కొలతల విభాగం పనితీరును వివరించారు. కొనే వస్తువుల నాణ్యత ఎంత ముఖ్యమో.... ఆ వస్తువుల బరువులో తూకాలు అంతే ముఖ్యమని తెలిపారు. ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు చేపట్టే ప్రతి అవగాహన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే ఈసారి ప్రపంచ మెట్రాలజీ దినోత్సవాన్ని మరింత ప్రయోజనకరంగా ఉండేలా అవగాహనలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మనదేశంలో మెట్రాలాజికల్ సంస్థ 1950లో అమలులోకి వచ్చిందని, 1961లో మొదట అవగాహన చేపట్టారని వెల్లడించారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈరోజు అవగాహన ద్వారా ప్రజల ఆరోగ్యం, భద్రతకు కేంద్ర ప్రభుత్వం... రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాయో అర్థం అవుతోందన్నారు.

# వైసీపీ నాయకుల దాడులు, దౌర్జన్యాలు తగ్గలేదు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- మెజార్టీ ఉన్న పార్టీకే చైర్మన్ పీఠం దక్కుతుంది
- తిరువూరు ఘటనపై స్పందించిన విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని




**జగ్గయ్యపేట, మే 20 (జనస్వరం) :** తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) స్పందించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ తిరువూరులో అధికార పక్ష వైసీపీ నాయకుల దౌర్జన్యాలు ఇంకా ఆగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలని కోరుకుంటున్నామని, కానీ వైసీపీ నేతలు రౌడీ మూకలతో తిరువూరులో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. విజయవాడ నుంచి వచ్చిన వైసీపీ గుండాను ఎ.కొండూరు మండలం రేపూడి వద్ద టీడీపీ నాయకులు అడ్డుకొని, పోలీసులకు అప్పగించారని తెలిపారు. టీడీపీ ఎక్కడా కౌన్సిలర్లను అడ్డుకున్నట్టేమీ లేదని స్పష్టం చేశారు. తిరువూరులో క్యాంప్ రాజకీయాలు చేసినది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, టీడీపీ శాంతియుతంగా ఎన్నికలు జరగాలనే కోరుకుంటోందన్నారు. మెజారిటీ కలిగిన పార్టీకి చైర్మన్ పీఠం దక్కటం సహజమని చెప్పారు. వైసీపీకి బలం ఉంటే క్యాంప్ రాజకీయాలు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి నేత్రదానం

**పులివెందుల, మే 20 (జనస్వరం) :** పట్టణంలోని చిన్నన్న రూమ్ లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ అన్నారెడ్డి బాలిరెడ్డి (82) మంగళవారం మరణించడంతో అయన భార్య వెంకట లక్షుమ్మ, కుమారులు దామోదర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, కుమార్తె పూర్ణిమ జ్యోష్న, కోడళ్ళు రూప్ సుమన, సుచితలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చి అంధ రహిత సమాజంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు నేత్రదానంపై అవగాహనా కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు విశ్రాంత సైనికులు గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి, భూపాల్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

WWW.JANASWARAM.COM

జనస్వరం

# సూర్య ఘర్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లు అదా చేసుకోండి

- విద్యుత్ పొదుపు దేశ ప్రగతికి మలుపు
- పుట్టపర్తిని గ్రీన్ ఎనర్జీ సిటీగా మార్చడమే ధ్యేయం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- నియోజకవర్గంలో ప్రతి ఇంటిలో సోలార్.. ఒక చెట్టు
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, మే 20 (జనస్వరం) : ప్రతి ఇంటి పైకప్పుపై ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లులు బాగా తగ్గించుకోవచ్చునని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తిలోని సాయి ఆరామ్ లో మంగళవారం సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ చేతన్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్ ఈ సంపత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వల్ల ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండడం వల్ల ప్రభుత్వానికి విద్యుత్ కొనుగోలు కూడా తప్పనిసరి అయిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటే అలాంటి వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఒక కిలో వాల్ ఏర్పాటు చేసుకుంటే 120 యూనిట్లుకు కలిపి ప్రస్తుతం మనకు వస్తున్న విద్యుత్ బిల్లు 1000 అయితే సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత 338 రూపాయలు బిల్లు మాత్రమే వస్తుందన్నారు. ఇలా 2 కిలో వాళ్లకు 240 యూనిట్లకు వచ్చే బిల్లు 2000 వస్తే సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత 333 బిల్లు మాత్రమే వస్తుందని తెలిపారు. మూడు కిలో వాల్ కు 360 యూనిట్లు అయితే వాటికి వచ్చే విద్యుత్ బిల్లు 2500 వస్తుందన్నారు సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత అదే యూనిట్కు 293 బిల్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. ఏడాదికి మొత్తం ఆదా 120 యూనిట్లకు 8000 వరకు ,240 యూనిట్లకు 20,000, 360 యూనిట్లకు 32,400 ఒక్కొక్క వినియోగానికి బిల్లు ఆదా అవుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కిలోవాల్ కు 120 యూనిట్లకు రూ.30,000 రెండు కిలోవాల్ కు 240 యూనిట్లకు రూ.50,000 3 కిలోవాల్ కు 360 యూనిట్లకు కలిపి రూ. 78 000 ప్రభుత్వ రాయితీ ఇస్తుందని వెల్లడించారు. కరెంట్ వినియోగాన్ని ఆదా చేసినప్పుడే రాష్ట్ర ప్రగతి మరింత అభివృద్ధి చెందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పైకప్పు పై సోలార్ గ్రూప్ టాప్ ఏర్పాటు తో విద్యుత్ ఉత్పత్తి చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా ప్రజలు ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగం అధికం కావడం వల్ల రాష్ట్ర ఖజానాలో సగభాగం విద్యుత్తు అవసరాలకు నిధులు వెచ్చించాల్సి వస్తోందని వీటిని తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గం సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు తో విద్యుత్ ఉత్పత్తి పెంచుకొని ఇతరులకు వాటిని సరఫరా చేసి డబ్బులు సంపాదించుకోవచ్చని సూచించారు. అవసరమైతే ప్రభుత్వానికి కూడా విద్యుత్తును ప్రజలే సరఫరా చేసే పరిస్థితి భవిష్యత్తులో రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్థానిక కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాను

**ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**జగ్గయ్యపేట, మే 21 (జనస్వరం) :** జగ్గయ్యపేట మున్సిపాలిటీలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, "జగ్గయ్యపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తాను. పన్నులు పెంచకుండా ఖర్చులు తగ్గించడంతోపాటు ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు కృషి చేయాలి. గత ప్రభుత్వంలో లాగా జీతాలు ఆలస్యం చేయకుండా, మొదటి తారీఖునే జీతాలు ఇవ్వడం ద్వారా ఉద్యోగులకు గౌరవం ఇస్తున్నాం. ఇది మంచి పాలనకు నిదర్శనం" అని చెప్పారు.

**అధికారుల తీరుపై ప్రశంసలు :**

ఎన్టీఆర్ జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది పనితీరుపై ఎంపీ ప్రశంసలు గుప్పించారు. "మేము అధికార దర్పంతో కాకుండా మంచి మాటలతో పనులు చేయిస్తాం. ప్రతి సమస్యకు పరిష్కారం తీసుకొస్తాం," అని స్పష్టం చేశారు.

**డంపింగ్ యార్డ్ – శ్మశానం అభివృద్ధి :**

విలియం పేటలోని డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించడంతో పాటు, పక్కనే ఉన్న శ్మశానాన్ని కూడా అభివృద్ధి చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. పట్టణంలోని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు, మిగతా మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి పూర్తి నివేదికను చైర్మన్ మరియు కమిషనర్ సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రామ్మోహన్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, వెదులాపురం సైదేశ్వరరావు, జోజి తదితర నాయకులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ అభివృద్ధికి సంబంధించి అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఏర్పడినట్లు హాజరైన ప్రతినిధులు పేర్కొన్నారు.

## పెద్దవరంలో పరిశ్రమలతో నందిగామ అభివృద్ధికి శ్రీకారం : ఎంపీ కేశినేని శివనాథ్





నందిగామ, మే 21 (జనస్వరం) : నందిగామ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢంగా కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. వీరులపాడు మండలం పెద్దవరంలో 500 ఎకరాల విస్తీర్ణంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు ఆయన వెల్లడించారు.

**మినీ మహానాడు కార్యక్రమంలో ఉత్సాహం :**

నందిగామ నియోజకవర్గ టిడిపి మినీ మహానాడు మంగళవారం ఆర్.ఎస్. గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, స్థానిక ఎమ్మెల్యేలు, నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలులు అర్పించి సభను ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపీ వాటిని ఆమోదించారు.

**పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం విజయానికి మూలాధారం :**

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, "దేశంలో కోటి మంది సభ్యత్వం గల ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం. ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ నేటి వరకు ప్రజా సంక్షేమానికి అంకితమై పని చేస్తోంది. నదుల అనుసంధానంతోపాటు పలు వినూత్న సంక్షేమ పథకాల ప్రారంభానికి టిడిపినే మార్గదర్శిగా చెప్పాలి," అని అన్నారు.

**నందిగామ–అమరావతి రైలు మార్గం, కేంద్ర హామీలు :**

నందిగామ నుంచి అమరావతికి రైలు మార్గం ఏర్పాటవుతుందన్న ఎంపీ, తెలంగాణ నుంచి పలు రైళ్లు నందిగామ మీదుగా నడుస్తాయని చెప్పారు. నందిగామకు కేంద్రీయ విద్యాలయం మంజూరైనట్టు, ఆయుష్ హాస్పిటల్ నిర్మాణం జరగనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నందిగామలో 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తోంది. వేద్రాది ఎత్తిపోతల పథకానికి బడ్జెట్ మంజూరు అయిందని, త్వరలో విడుదల కానుందని వెల్లడించారు.

**లోకేష్‌కు ఏ పదవైనా సజీలీగా నెరవేరుస్తారు :**

మీడియా ప్రశ్నకు స్పందిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, "లోకేష్‌కు సీఎం చంద్రబాబు ఏ పదవి అప్పగించినా ఆ పదవికి విలువ తెచ్చే నాయకుడు. తెలుగుదేశం కుటుంబం మొత్తం ఆయనను ఉన్నత స్థాయిలో చూడాలనుకుంటోంది. లోకేష్ తప్పకుండా రాష్ట్రాన్ని ఏలే నాయకుడిగా ఎదుగుతారు," అని అన్నారు.

**పలువురు ప్రముఖులు హాజరు :**

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోస్, ఎన్.ఎస్.పి ఎడమ కాల్వ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏల్చూరి రాము, మండల అధ్యక్షులు వీరాస్వామి, శ్రీనివాసరావు, సుధాకర్, బీసీ నాయిక నూకానమ్మతో పాటు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మినీ మహానాడు సభ ద్వారా నందిగామ అభివృద్ధికి, టిడిపి శక్తిని ప్రజల్లో మరింత బలంగా నాటాలని నేతలు స్పష్టం చేశారు.

## మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- వైసీపీ చిచ్చు రాజకీయం తిప్పికొట్టాలి : మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి
- ఉచిత బస్సు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వాగ్దానాలు త్వరలో అమలులోకి
- రెడ్డిపల్లిలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి, మే 20 (జనస్వరం) :** నియోజకవర్గం నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామంలో బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ, "మహిళలు స్వయం ఉపాధిని ఆశ్రయించి అన్ని రంగాల్లో రాణించాలి. ప్రభుత్వ లక్ష్యం మహిళల ఆర్థికాభివృద్ధి. ఉచిత కుట్టు శిక్షణను ప్రతి మహిళ పూర్తిగా వినియోగించుకోవాలి" అని సూచించారు. కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఆమె స్పష్టం చేశారు. మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, "మహిళా సాధికారతతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది. 90 రోజుల ఉచిత శిక్షణతో నూతన ఉపాధి అవకాశాల కోసం ప్రతి మహిళ ముందుకు రావాలి. భవిష్యత్తులో మహిళల ఆధ్వర్యంలో పరిశ్రమలు ఏర్పడేలా కృషి చేస్తున్నాం" అన్నారు. అంతకుముందు స్థానిక చిన్నమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతరలో పాల్గొన్నారు. భక్తులకు ఉచిత అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్తలు పావన్, రవి నాయక్, మండల కన్వీనర్ మైలే శంకర్, టీడీపీ సీనియర్ నాయకులు రెడ్డిపల్లి నాయుడు, ప్రేమ్నాథ్ రెడ్డి, రమణ, శివారెడ్డి, మహిళా నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- పుట్టపర్తి మున్సిపాలిటీలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**పుట్టపర్తి, మే 20 (జనస్వరం) :** ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించేందుకు, ఎన్డీఏ కూటమి ప్రభు త్వం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు వేయడం జరిగిందని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని గోపురం మెయిన్ రోడ్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందులో భాగంగానే పట్టణ కేంద్రంలో, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కాలంలో 90 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అయితే కుటుంబ పోషన జరగడానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో ఉదయం కొంతమంది, మధ్యాహ్నం కొంతమంది. శిక్షణ పొందవచ్చన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం పుట్టపర్తి రూరల్, అర్బన్ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి, పెడబల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతర మహోత్సవంలో భాగంగా ఆయా గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారథంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, కూటమి ప్రభుత్వంపై ఉష వైసిపి దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని. త్వరలోనే తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు రైతన్నలకు అన్నదాత సుఖీభవ హామీలను అమలు చేస్తామని. ఇది మహిళ సంక్షేమ ప్రభుత్వమని మహిళల అభ్యున్నతకు వారి పురోగతికి పాటుపడే ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమేనని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ పవన్, రవి నాయక్, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ బెస్త చలపతి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్,టిడిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి, శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, మహేష్, శ్రీనివాసులు, ఉమాపతి, శ్రీరాములు, రాజప్ప,తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్నీ)



**జగ్గయ్యపేట, మే 20 (జనస్వరం) :** జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట, పద్మావతి నగర్ మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్నీ) తెలిపారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, స్థానిక నాయకులతో కలిసి డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు చెత్త కాల్చడం వల్ల ఏర్పడుతున్న పొగ, దుర్వాసన కారణంగా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కేశినేని చిన్నీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్" ద్వారా రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చే కార్యక్రమం కొనసాగుతున్నదని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సహకారంతో జగ్గయ్యపేటను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నట్లు వెల్లడించారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రెండు మూడు నెలల్లో ఆధునిక రీసైక్లింగ్ మిషన్లు ఏర్పాటు చేసి, డంపింగ్ యార్డ్ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నామని ఎంపీ తెలిపారు. చెత్తను శాస్త్రీయంగా పునర్వినియోగ పరచి, పొగ, దుర్వాసన వంటి సమస్యలు తొలగించేలా యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. సమస్యను మూడు నెలలలోపే పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ ఎం. రామ్మోహన్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, వెదులాపురం సైదేశ్వరరావు, జోజి తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట వాసుల ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలపై స్పందిస్తూ పరిష్కార మార్గాలను వేగంగా అమలు చేయాలనే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ కేశినేని చిన్నీ స్పష్టం చేశారు.

## జగ్గయ్యపేట ఏసీఏ శిక్షణ శిబిరానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తాను

**ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**జగ్గయ్యపేట, మే 20 (జనస్వరం) :** యువతను క్రీడలవైపు ఆకర్షించేందుకు, ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుసంధానంగా జగ్గయ్యపేటలో క్రీడా మైదానాల అభివృద్ధికి చర్యలు ముమ్మరం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ మైదానంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) శిక్షణ శిబిరాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మైదానంలో గడ్డి తరిగేందుకు కొత్తగా కొనుగోలు చేసిన ఆధునిక గ్రాస్ కట్టింగ్ మిషన్‌ను వారు ప్రారంభించారు. అనంతరం ఎంపీ చిన్నీ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కలిసి కాసేపు క్రికెట్ నెట్ లో సరదాగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ యువ క్రీడాకారులతో మాట్లాడారు. వారి అవసరాలను తెలుసుకుని అవసరమైన మౌలిక వసతులను త్వరితగతిన అందజేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అదే స్ఫూర్తితో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించాం. యువతలోని క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మరింత విస్తృతంగా మద్దతు ఇస్తాం," అని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ ఎం. రామ్మోహన్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, వెదులాపురం సైదేశ్వరరావు, జోజి తదితర నాయకులు, స్థానిక క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్రీడా ప్రోత్సాహానికి కొత్త దిక్సూచి కావడంతో పాటు, స్థానిక క్రీడాకారులకు నూతనోత్సాహాన్ని అందించిందని పలువురు పేర్కొన్నారు.